www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -92 మంగళవారం1 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545





- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

# యమ పాశం

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**సంగారెడ్డి,జూన్30ప్రజావినికిడి:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి మిగతావి 2లో

# సీనియారిటి విధేయతకే ప్రాధాన్యం

## తెలంగాణ బిజెపి సారథిగా రామచంద్రరావు

అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్



**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడిం ది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

- నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా..?
- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్




**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ్గ ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ మిగతావి 2లో

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

## పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి

- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం

**న్యూఢిల్లీ,జూన్30ప్రజావినికిడి:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసిం ది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమ తులకు సీడబ్ల్యూసీని సంప్రదిం చడం అత్యవసరమని కమిటీ అభిప్రాయ పడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలిం చింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన





# నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

- తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, జూన్30ప్రజావినికిడి:** కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. మిగతావి 2లో

# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం

తన అనుచరులను బెదిరించారని తీవ్ర ఆరోపణ



# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

- క్షతగాత్రులకు హరీష్ రావు పరామర్శ
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం మిగతావి 2లో

# బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

- సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి
- బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం



**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించు కుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలే దని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మిగతావి 2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్గ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారం కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

(మొదటి పేజీ తరువాయి)

జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:**

తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నికల పేరుతో నాటకాలు ఆడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్ గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు.

## సున్నం చెరువులో ఆక్రమణల తొలగించిన హైడ్రా

**హైదరాబాదంజూన్30ప్రజావినికిడి:** హైదరాబాద్ నగర పరిధి మాదాపూర్‌లోని సున్నం చెరువులో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గుడిసెలను కూల్చేశారు. చెరువు సమీపంలో అక్రమంగా వేసిన బోరు మోటార్లను తొలగించారు. ఇక్కడ ఏళ్ల తరబడి అక్రమ నీటి వ్యాపారం సాగుతోంది. చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించొద్దని హైడ్రా సూచించింది. అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేసింది. రూ.10 కోట్లతో సున్నం చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# విధేయత..సీనియారిటికే ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆది వారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరంద్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎమెల్యే మరోమారు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయ పడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబిలిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యునల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

## ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

# ధనిక రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్న ఘనత బిఆర్ఎస్‌ది

**- ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం.**

**- రాయపర్తి లో 14.17 కోట్ల గోదామ్ కు శంకుస్థాపన.. -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి/జూన్30ప్రజావినికిడి:** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ%లో కేసీఆర్ దోచుకొని దాచుకున్నారనీ జిల్లా ఇంచార్జీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 14.17 కోట్ల రూపాయలతో నిర్మించిన 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం పనులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సతేశారదా దేవి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఎక్కడలేని ఇందిరమ్మ విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం



చేసిన అప్పులకు మితీలు కట్టుకుంటూ, మరోవైపు సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్యేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మహిళల సౌకర్యం కోసం ఉచిత బస్సు పథకం ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, నంగునూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమ న్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్‌తోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు

## పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాల న్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం..

## ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు..

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ,పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు.ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1లక్షా23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్దితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్ధలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్,నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పందుల బెడద నుండి కాపాడండి...

## ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి అజ్జకోలు యువకులు.




**ప్రజావినికిడి,(వనపర్తి):** మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో పందుల బెడద నుండి కాపాడాలని ఆర్టీఐ మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్ అధ్వర్యంలో ఆ గ్రామ యువకులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు సోమవారం నాడు వినతి పత్రం అందించి మాట్లాడారు.గ్రామంలో అధిక సంఖ్యలో పందులను వదలడం వలన అవి ఇండ్ల ముందర తిరుగుతూ, మలమూత్రలను విసర్జించడం ద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వెల్లడించారు. కొంతమంది రాజకీయ నాయకుల వత్తాసుతో పందుల పెంపకం దారులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ సమస్యపై ఎన్నో సార్లు గ్రామ సభలో తీర్మానాలు చేసిన, మండల తహసీల్దార్ కి వినతిపత్రలు ఇచ్చినా ప్రజల కష్టాలు తీరడం లేదని బాధను వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువకులు లక్ష్మణ్, బాలరాజు,శివ తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ ను కలుసుకున్న ఎన్ హెచ్ఆర్ సిసిబి నిర్వాహకులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మర్యాద పర్వకంగా షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణను జాతీయ మానవ హక్కుల అలాగే నేర నియంత్రణ బ్యూరియా (ఎన్ హెచ్ఆర్ సిసిబి) సభ్యులు కలిశారు. జులై 2న బుధవారం రోజున షాద్ నగర్ వెంకటేశ్వర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పేద మధ్య తరగతికి విద్యార్థి విద్యార్థిలకు స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్ అదేవిధంగా వాటర్ బాటిల్స్ అందించటానికి జాతీయ మానవ హక్కుల అలాగే నేర నియంత్రణ బ్యూరియా తరుపున రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మర్యాద పర్వకంగా మన షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సర్ ని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు.దీనిపట్ల ఎసిపి లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి ఇట్టి కార్యక్రమాన్నీ తాను విచ్చేసి వియవంతం చేస్తానని మాట ఇవ్వడం జరిగిందనీ నిర్వాహకులు మీడియా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, శ్రీధర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం

## :హైకోర్టు న్యాయవాది.బి. హనుమంత నాయక్

## కరాటే విద్యార్థులకు ఎగ్జామ్ -మాస్టర్ పి.ఎం.రామును అభినందించిన అతిథులు





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మానసిక వికాసానికి, శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని హైకోర్టు న్యాయవాది బి.హన్మంత్ నాయక్ అన్నారు.యొద్ద గోజురియో స్పాటీస్ కరాటే డు ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున హై స్కూల్ లో కరాటే బెల్ట్ టెస్టును నిర్వహించారు.కరాటే బెల్టుల టెస్టు,బెల్టుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హన్మంత్ నాయక్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆత్మరక్షణకు,శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ క్రీడల్లో తర్ఫీదు పొందేందుకు మొగ్గు చూపాలని సూచించారు.కరాటే రంగంలో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మాస్టర్ పి.ఎం.రాము తదితరులను ఆయన అభినందించారు. అంతకుముందు హన్మంత్ నాయక్ ను నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్స్ టి.శ్రీనివాస్, వి.రాజశేఖర్ గౌడ్, బి.రాము,ఎ.సతీష్, టి.సంజీవ్ సింగ్, కె.అరుణ్,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నామినేషన్ వేసిన ఎన్.రామచందర్ రావు ని కలసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



ప్రజావినికిడి,(హైదరాబాద్):బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నామినేషన్ వేసిన ఎన్ రామచందర్ రావు ని బీజేపీ రాష్ట్ర కార్యాలయములో కలసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వారితో పాటు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోూమ్ శాఖ మంత్రి ,ఎన్ వి ఎస్ సుభాష్,చీకోటి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.రాష్ట్ర అధ్యక్షునిగా ఒక్కటే నామినేషన్ వచ్చిందని రేపు అధికారికంగా ప్రకటిస్తారు అని అన్నారు.రాంచందర్ రావు ఏబీవీపీ కార్యకర్తగా ఈ జాతీయ వాద ఉద్యమములో పాల్గొని అంచెలు అంచెలుగా బీజేపీ లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా స్పోక్ పర్సన్ గా జాతీయ మీడియా సెల్ మెంబెర్ పని చేశారు.పట్టా భద్రుల ఎమ్మెల్సీ గా ఎన్నికై మేధావుల గళం వినిపించారని అన్నారు.వారు బార్ కౌన్సిల్ మెంబెర్ గా,జాతీయ బార్ కౌన్సిల్ మెంబెర్ గా సేవలు అందించారు.

# వరండా ఐఎఎస్ అకాడమీతో తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ ఒప్పందం..






**ప్రజావినికిడి, (నాంపల్లి):** తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మేనెజ్మెంట్ తపస్య ఐఎ ఎస్ అకాడమీని ప్రారంభించింది.ఆదర్శ నగర్ లోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో చెన్నై వరండా ఐఎఎస్ అకాడమీతో ఒప్పందం కుదుర్చుకుంది. తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మేనెజ్మెంట్ డైరెక్టర్ ఓగూరి శ్రీహరి,వరండా ఐఎఎస్ అకాడమీ ఛైర్మన్,ఐఎ ఎస్ అధికారి కె.ఎ.ఇలాంచేరియన్ తదితరులు పాల్గొన్నారు.సౌత్ ఇండియా లోనే మంచి పేరు ఉన్న వరండా ఐఎఎస్ అకాడమీతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మేనెజ్మెంట్ డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తెలిపారు.సివిల్స్ సర్వీస్ ఫౌండేషన్ తో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు గ్రూప్స్, బ్యాంక్,ఎంబీ ఏ, డిఫెన్స్ తదితర ఉద్యోగుల కోసం కామన్ ఎగ్జామ్ సెలబస్ డిజైన్ చేయడం జరిగిందన్నారు.డిగ్రీ పూర్తి అయ్యే వరకు విద్యార్థులు మంచి ఉద్యోగాలలో స్థిరపడాలనేది తమ లక్ష్యమని వెల్లడించారు.ఇంతకు ముందే కళాశాలలో సీఎ చార్టర్ ఎకౌంటెంట్, లా ఎంట్రన్స్,ఐపీ మేనేజ్మెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.కొత్తగా కోర్సులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొత్త కోర్సుల వల్ల ఉపయోగాలపై పలువురు ఐఎఎస్ అధికారులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.



**శంకరపల్లి ప్రజా వినికిడి జూన్ 30 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే కలే యాదయ్య అన్నారు. శంకర్ పల్లి మండలం.రావులపల్లి గ్రామంలో 2కోట్ల 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న %దీు% రోడ్డు పనులను ప్రారంభం చేశారు స్థానిక నాయకులు,అధికారులతో మరియు గ్రామస్థులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల కోసం.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. ఆయన తెలిపారు. అభివృధి పనులను నాన్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రావుల పల్లి మాజీ సర్పంచ్.హనుమంత్ రెడ్డి. నాయకులు గోపాల్ రెడ్డి. నరేందర్ రెడ్డి.5ప్రశాంత్ రెడ్డి. ప్రవీణ్,మోహన్ రెడ్డి. జహంగీర్.మాజీ సర్పంచ్.రాములు. మరియు గ్రామస్థులు. తది తరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం.

## మార్కెట్ లో దళారి వ్యవస్థ కు అవకాశం ఇవ్వం -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి..

## త్వరలో కోహెడ లో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ మార్కెట్ కి ముఖ్యమంత్రి చే శంకుస్థాపన.





**ప్రజావినికిడి, (ఇబ్రహీంపట్నం):** సోమవారం రోజున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘన స్వాగతం పలికిన పాలకవర్గం మార్కెట్ కార్యాలయం ముందు మొక్కను నాటిన ఎమ్మెల్యే రంగారెడ్డి మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలనుత్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు.
అనంతరంనిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.
రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని..వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు అలాగే షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని వాటిని తగ్గించాలని%ౌ%లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.
ఎన్టీఆర్ మార్కెట్ ముందు కొంత మంది దళారులు వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయంకు గండి కొడుతున్నారని..రైతులకు మార్కెట్ లో అవకాశం ఇస్తామని..దళారులకు చోటు లేదని%ౌ%పోలీస్ చెక్ పోస్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోహెడ లో ఏర్పాటు చేయబోయే అధునాతన మార్కెట్ కి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేస్తామని దేశంలోనే మంచి సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.అవసరం అయితే పక్కన ఉన్న ప్రభుత్వ భూములను మార్కెట్ కి అప్పగిస్తామన్నారు.

# మహోన్నతం.. ఈ మహోత్సవం..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

కెవిఆర్ స్టేడియంలో అలరించిన సంగీత నృత్య మహోత్సవం

ముఖ్య అతిథిగా ద్విశత అవధాని నాగపణి శర్మ

భిన్న కళలతో అలరించిన కళాకారులు..






ప్రజావినికిడి,(షాద్ నగర్):భారతీయ కళకు వెలుగు..రాజధాని వేదికగా నిర్వహించిన మహోన్నత సంగీత ,నృత్య, సాహితీ కార్యక్రమాలు ఎంతగానో అలరించాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళ్ళిన ఆయన ఆద్యంతం కార్యక్రమాన్ని వీక్షించామని, కళాకారులు తమ ప్రదర్శనలతో ఎంతగానో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. ఒకవైపు సాహితీ వైభవం, మరోవైపు ఆధ్యాత్మిక వైభవం వెలసి కార్యక్రమం అత్యంత ఆసక్తికరంగా చివరి దాకా కొనసాగిందని ఆయన వెల్లడించారు. మన భారతీయ సంస్కృతిని వెలుగులోకి తెచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారుఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

భారతీయ కళకు వెలుగు.. రాజధాని వేదికగా నిర్వహించిన మహోన్నత సంగీత ,నృత్య, సాహితీ కార్యక్రమాలు ఎంతగానో అలరించాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళ్ళిన ఆయన ఆద్యంతం కార్యక్రమాన్ని వీక్షించామని, కళాకారులు తమ ప్రదర్శనలతో ఎంతగానో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. ఒకవైపు సాహితీ వైభవం, మరోవైపు ఆధ్యాత్మిక వైభవం వెలసి కార్యక్రమం అత్యంత ఆసక్తికరంగా చివరి దాకా కొనసాగిందని ఆయన వెల్లడించారు. మన భారతీయ సంస్కృతిని వెలుగులోకి తెచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు..

# త్వరలోనే ఆరోగ్యమిత్రాల సమ్మె..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్య మిత్రాల క్యాడర్ మార్చి తక్షణమే జీతాలు పెంచాలని ఆదేశించినప్పటికీ అధికారులు గత పది నెలల నుండి కాలయాపన చేస్తున్నందున మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నఆరోగ్య మిత్రలందరూ త్వరలోనే తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగుతామని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రభుత్వానికి హెచ్చరించారు. భవిష్యత్తులో ఆరోగ్య మిత్రాలు సమ్మె చేయడం వలన ప్రజలు ఇబ్బంది పడితే దానికి ప్రభుత్వం,అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. గతంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకే తాము సమ్మెను విరమించడం జరిగిందని గుర్తు చేశారు.

# సిఎస్ నేతృత్వంలో సహాయక చర్యల కమిటీ

## నేడు ఘటనా స్థలానికి సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్ 30ప్రజావినికిడి,సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీసారు. సంఘటనా స్థలాన్ని మంగళ వారం సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్‌ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. తాజా పరిస్థితులను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

--------------

# బిజెపి, బిఆర్ఎస్ బంధం మరింతం బలోపేతం

## రాంచందర్ రావు నియామకే ఇందుకు నిదర్శనం

## టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 30(ప్రజావినికిడి,):రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని.. అలాగే కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇదే రెండు పార్టీల సారాంశమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన వేళ.. రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకం జరగనుందని ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయంటూ ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సామా రామ్మోహన్ రెడ్డి.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోమవారం వెల్లడించారు. రామ్మోహన్ రెడ్డి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నియమించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది. అదీకాక ఈ పదవికి మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశముంది. ఇక ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో బీఆర్ఎస్ పార్టీ నేతలకు రాజకీయంగా వైరం ఉన్న సంగతి అందరికి తెలిసిందే. మరోవైపు 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల మందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను ఆ పదవి నుంచి తొలగించి.. ఆ స్థానంలో కిషన్ రెడ్డిని పార్టీ అగ్రనాయకత్వం నియమించిన సంగతి తెలిసిందే. నిర్ణయాన్ని ఆ పార్టీలోని పలువురు సీనియర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో ప్రముఖ నటి విజయశాంతి సైతం ఉన్నారు. కానీ ఆమె సూచనలు, సలహాలను సైతం ఆ పార్టీ అగ్రనాయకత్వం పక్కన పెట్టింది. దీంతో బీజేపీకి విజయశాంతి గుడ్ బై చెప్పి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ అగ్రనాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందనే ఒక వాదన ఆ సమయంలో బలంగా నడిచింది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ప్రస్తుతం ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపనుందనే ఓ చర్చ అయితే సాగుతుంది. అలాంటి వేళ.. టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# అనుమతి లేకుండా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**అధిక ఫీజులను తగ్గించాలని, పాఠ్యపుస్తకాల దందా బందు చేయాలి -విద్యా శాఖకు తక్షణమే మంత్రిని కేటాయించాలి**

**తక్షణమే అధికారులు స్పందించాలి లేనియెడల మీ కార్యాలయలా ముందు ఆందోళనలు తప్పవు**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్**

**ప్రజావినికిడి, (షాద్ నగర్):**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ముందు ధర్నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ అదేవిధంగా చైతన్య విద్యాసంస్థల్లో కనీస వసతులు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ విద్యాసంస్థల్ని తక్షణమే రద్దు చేయాలి అదే కాకుండా స్కూల్ లోపల బుక్స్ అలాగే యూనిఫార్మ్ అమ్ముతూ అమాయకులైన తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయలు తీసుకుంటూ చదువును వ్యాపారంగా మార్చిన ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థలను తక్షణమే అధికారులు స్పందించి వారి యొక్క గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ స్కూల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే విద్యాశాఖ ఉన్నప్పటికీ పుట్టగొడుగుల మొలుస్తున్న ఈ కార్పొరేట్ విద్యా విద్యాసంస్థలపై



చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అనుమతి లేని కార్పొరేట్ విద్యా సమస్యలను తక్షణమే రద్దు చేసే విధంగా అధికారులకు సూచించాలని లేని యెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో షాద్నగర్ సమితి సహాయ కార్యదర్శి సాయి చౌహాన్ విజయ్ కుమార్ ఆర్థిక్ నాయుడు గణేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వెలివాడను చేరదీసి.. అక్షరాన్ని అక్కున చేర్చి..

**కష్టజీవుల పిల్లలను అక్షరాల వైపు నడిపించిన ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”..**

**ఆటోలో స్వయంగా కూర్చుని పిల్లలను పాఠశాలకు చేర్చిన ఎమ్మెల్యే శంకర్**

**సిండికేట్ కాలనీలో దేవగిరి సంచార జాతుల పిల్లలకు భవిష్యత్తు..**

**స్వయంగా పిల్లలను ఆటోలో తీసుకువెళ్లిన ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”..**

**ఫరూక్ నగర్ ఎంఈఓ మనోహర్ కృషితో పేద పిల్లలకు విద్య**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆకలితో అలమటించడం తప్ప అక్షరం నేర్చు కోవడం తెలియని పిల్లలు.. అక్షరాల వైపు తమ పిల్లలను ఎలా నడిపించాలో కూడా తెలియని తల్లిదండ్రులు.. అలాంటి కడుపు పేద జీవులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా కలుసుకున్నారు. తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను బడికి చేర్చారు. స్వయంగా ఆటోలో పిల్లలతో పాటు కూర్చుని బడిదాకా ప్రయాణం చేశారు. షాద్ నగర్ పట్టణంలోని సిండికేట్ కాలనీలో సోమవారం కనిపించిన దృశ్యం ఇది.ప్రభుత్వ బడిని ప్రతి ఒక్కరికి చేరువచేసి చదువు చెప్పించాలన్నది అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం. అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా బడికిరాని పిల్లలను బడికి పంపించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది.ఇందులో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుగా నిరుపేద పిల్లలను బడికి దగ్గర చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా సిండికేట్ కాలనీలో వెలివాడ పేరిట గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేద జీవులను ఎమ్మెల్యే స్వయంగా కలుసుకున్నారు. అక్కడ బడికి రాని పిల్లలు, యాచకులుగా,పాత ఇనుప సామాన్లు, సీసాలు ఏరుకునే పిల్లలు ఉన్నారని గుర్తించారు.వారిని బడిలో చేర్పించాలన్న ఆలోచనతో తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లలను ఆర్టీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చేర్చారు. ఎంఈఓ మనోహర్ కూడా ఈ విషయంలో భాగస్వాములయ్యారుబడికిరాని పిల్లల విషయంలో ఆయన కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం విశేషం.

చదివే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తును ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలే ఆణిముత్యాలు గా రూపొందుతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చదువులకు చాలా ప్రాధాన్యతనిస్తున్నామని, చిన్నపిల్లలు ఇకనుంచి పనులు చేయకుండా బడికి మాత్రమే వెళ్లేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడతామని ఆయన పేర్కొన్నారు. ఏకీకృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలన్నీ చదువులను బాగు చేయాలనే ఉద్దేశంతోనే చేపడుతున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా ఉంటే మధ్యతరగతి వర్గాలు కూడా అక్కడికే వస్తారని,ఫలితంగా వారి మీద పీసులు భారం చాలావరకు తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు.బడికిరాని పిల్లలు ఎవరు దృష్టిలో ఉన్న తనకు సమాచారం ఇస్తే బడిలో చేర్పిస్తానని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబాలలో ఉండే





పిల్లలు చదువుకుంటేనే వారికి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమానికి సహకరించిన ఎంఈఓ మనోహర్ తదితర సిబ్బందిని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.

# మరాఠీలు సంఘటితం కావాలి..

ప్రజావినికిడి, (నాంపల్లి):
మరాఠీలు సంఘటితం కావాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు అన్నారు. తెలంగాణలో భారతీయ మరాఠా మహాసంఘ్ 25వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గార్గే,రాష్ట్ర అధ్యక్షుడు సుదేశ్ పాటిల్,ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే,మహిళా అధ్యక్షురాలు డా.పూనమ్ నోముల్వార్, యువజన అధ్యక్షుడు బాజీరావ్ భోస్లే ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు,మాజీ ఎంపీ బీ.బీ.పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బీజే రావు మాట్లాడుతూ,భారత దేశ చరిత్రలో ఛత్రపతి శివాజీ



చరిత్ర ఎంతో ప్రసిద్ధి చెందిందని గుర్తు చేశారు.నాడు మొఘలు చక్రవర్తులతో పోరాడీ మహారాష్ట్రలోనే కాకుండా దేశంలోనే శివాజీ సామ్రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. ఇటువంటి మహాత్ములు పుట్టిన ఈ దేశంలో వారి చరిత్ర కనుమరుగవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.నేడు రాజకీయ నాయకులు చరిత్రను మరువడం సరికాదన్నారు. పాఠ్యపుస్తకాలలో కూడా చరిత్రను వక్రీకరించడమే కాకుండా అసలు లేకుండానే చేశారన్నారు. ఇప్పటికికైనా తల్లి దండ్రులు ఛత్రపతి శివాజీ చరిత్ర గురించి, భారత దేశ చరిత్ర గురించి పిల్లలకు చెప్పాలని సూచించారు.అప్పుడే వారుకూడా శివాజీలాగా తయారవుతారన్నారు. అనంతరం జాతీయ నాయకులు రాజన్ గవాండ్,రామ్ శిండే, జయదీప్ వర్కిడే తెలంగాణ యూనిట్ సేవలను ప్రశంసించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో “ఏం జరిగింది? పాపా ఎందుకు ఏడుస్తున్నాడు?”నాటకం భాగ్యశ్రీ పిలన్కర్ నేతృత్వంలోని సంగీత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్రంలో పనిచేస్తున్న ఐఏఎస్,ఐపీఎస్ మరాఠాలను సత్కరించారు. కార్యక్రమంలో మనోజ్ మోగలద్ది,దత్తాత్రేయ బెన్నే,రఘిని రవికిరణ్, అశ్విని పాటంగే, శ్రీధర్ లోఖాండే,సునీతా బిరిదార్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

# ఓపిక చాలా పట్టాం .. ఇక ఉపేక్షించం..!

## బీఆర్ఎస్ నాయకుల బెదిరింపులపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి "శంకర్ ధ్వజం"

**మీడియాను బెదిరిస్తున్న మీరు మాజీ మంత్రులేనా ..**

**మీకన్నా వీధి రౌడీలే నయం..**

**ఉద్యమ సమయంలో మీడియా సేవలు గుర్తుకు రాలేదా..?**

**మీడియా సంస్థలపై దాడి చేస్తామంటూ బెదిరిస్తారా..?**

**కాంగ్రెస్ సహనాన్ని పరీక్షించవద్దు..**

**తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు..**

**మహా టీవీపై దాడి, దౌర్జన్యం ప్రజలెవరూ హర్షించరు..**

**షాద్ నగర్ లో ఓ యువ నాయకుడి తతంగం త్వరలోనే..**

**ఫోన్ ట్యాపింగ్ అత్యంత హీనమైన చరిత్ర..**



**ప్రజా వినికిడి, (షాద్ నగర్):** ఫోన్ ట్యాపింగ్ పేరుతో చరిత్ర హీనులయ్యారు.. పదేళ్ల పాలనలో అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నారు.. ఎంతోమందిని బెదిరించి ఆస్తులు కాజేశారు.. సమాజానికి ఉపయోగపడే మీడియా సంస్థలను బ్లాక్మెయిలింగ్ చేసి తమ గుప్పెట్లో ఉంచుకుందాం అనుకుంటున్నారు.. తమ దారికి రాని వారి పట్ల దాడులకు దిగుతున్నారు.. జర్నలిస్టులపై అక్రమ కేసులు రౌడీషీట్లు పెట్టారు. తెలంగాణ వాదుల ముసుగులో మీరు సాగించిన విధ్వంసాన్ని తెలంగాణ సమాజం ప్రశ్నిస్తుంది ఇప్పుడు.. వీళ్లు మాజీ మంత్రులా.. కాదు దోపిడీకి పాల్పడ్డ మహా దౌర్జన్యకారులు.. చట్ట ప్రకారం ముందుకు వెళు_న్నాం.. ఎవరిని వదిలే ప్రసక్తే లేదు.. మీడియాపై దాడి క్షమార్హం కాదు.. వీళ్లకు రోజులు దగ్గరపడ్డాయి.. అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహా టీవీ ఛానల్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మీడియా సంస్థలు, మీడియా ప్రతినిధులు చేసిన కృషి వల్లనే 10 ఏళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. చేసిన మేలు మరిచిపోయి అన్ని రంగాలలో ఇలా దిగజారడం వల్లనే ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని అన్నారు. స్వతంత్ర పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు అన్నింట అక్షర పోరాటం చేసినందు వల్లనే మీడియా రంగాన్ని నాలుగవ మూల స్తంభంగా రాజ్యాంగం గుర్తించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలా అన్ని విధాల సహకరించే మీడియాపై బలిసి కొట్టుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు దాడికి పూనుకోవడం దురదృష్టకరమన్నారు.

**జగదీశ్వర్ రెడ్డిది హీన చరిత్ర..**

పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న జగదీశ్వర్ రెడ్డిది అత్యంత హీనమైన చరిత్ర అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్కూటర్ కూడా గతి లేని జగదీశ్వర్ రెడ్డి మద్దూరు వద్ద సుమారు 90 ఎకరాల ఫామ్ హౌస్ కు యజమాని ఎలా అయ్యాడో చెప్పాలని ప్రశ్నించారు. నేతలు, అధికారులు, చివరికి సినిమా వాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ చేసి వేధించింది నిజం కాదా.. అలాంటప్పుడు నిజాలు రాసే మీడియా సంస్థల మీద దాడులు ఎందుకో చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వాళ్ళ లాంటి వాళ్ళ ఇళ్లల్లోకి వెళ్లి మరి వేధించింది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చట్టబద్ధంగా ముందుకు వెళుతుందని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తుందని ఆలస్యమైన వీళ్ళపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాలమూరు జిల్లాలో ఎన్ని భూములు ఆక్రమించాడో, ఎంతమంది అమాయకులను మానసికంగా వేధించాడు అందరికీ తెలుసని ఆయన అన్నారు. సమాజానికి చీడపురుగుల్లా మారిన ఈ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు .మీడియా సంస్థలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, వారిపై దాడి చేస్తే ఎట్టి పరిస్థితులను సహించేది లేదని హెచ్చరించారు.

**బుడుబుక్కలోడి పని పడతాం..**

షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా ఒక బుడుబుక్కల నాయకుడు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించాడని, దానికి సంబంధించిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో వాడి నిజస్వరూపం వెలుగులోకి తెచ్చి ప్రజాక్షేత్రంలో చట్ట ప్రకారం శిక్షపడేలా చేస్తామని పేర్కొన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న అలాంటి వారికి పుట్టగతులు లేకుండా చేయడానికి కాంగ్రెస్ వెనుకాడదని స్పష్టం చేశారు.

**అంకుశం రామిరెడ్డి గతే పడుతుంది..**

మీడియాపై దాడి చేయడమే కాకుండా, మరికొన్ని మీడియా సంస్థలపై దాడులు చేస్తామంటూ హెచ్చరించిన జగదీశ్వర్ రెడ్డికి అంకుశం సినిమాలో రామిరెడ్డికి పట్టిన గతే పడుతుందని గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి రఘు నాయక్ అన్నారు. తప్పు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని అంకుశం సినిమాలో రామిరెడ్డిని హీరో రాజశేఖర్ ఈడ్చుకు వెళ్లినట్లు ఈడ్చుకు వెళ్లి జైలు కూడు తినిపిస్తామని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం ఇలాంటి వారిపై దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో తమ బండారం బయటపడినందువల్లనే తట్టుకోలేక మీడియాపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, అగునూరు బస్వం, బాలరాజు గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి,ఇబ్రహీం, దర్శన్, పురుషోత్తం రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ 22 వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన

### 22వ వార్డు ఇంచార్జ్ అర్జున్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీ లోని 22వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న అదే విధంగా వార్డులో ఆయన పర్యటన చేశారు ప్రతి సమస్యను వార్డులోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ లో ఎలాంటి సమస్య అయిన లేకుండా చేస్తామని ఎమ్మెల్యే తెలపటం జరిగింది.దానికి గానూ కాలని వాసులు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, అగనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు..

### ఫరూక్ నగర్ అభివృద్ధికి కృషి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**14వ వార్డులో కాంగ్రెస్ యువనేత అందేమోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రూ. 1 కోటి 20 లక్షలతో సిసి రోడ్డులకు శంకుస్థాపన**

**కమ్యూనిటీ భవనానికి పూజలు**

ఫరూక్ నగర్ ప్రాంత మౌలిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూక్ నగర్ కేంద్రంలోని 14 వ వార్డులో స్థానిక నేత అందేమోహన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.90 లక్షల రూపాయలతో ఫరూక్ నగర్ మెయిన్ రోడ్డు టు సిసి రోడ్డు గా వేసే క్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ప్అదేవిధంగా మరో మూడు చోట్ల సుమారు 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం యువ నాయకుడు అందే మోహన్ ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు.ఈ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలు మౌలిక సదుపాయాల విషయంలో ఎప్పటికప్పుడు తన దృష్టికి అందేమోహన్ తీసుకురావడం అభినందనీయమని తెలిపారు.ప్రజల తరపున వారికి అవసరమైన మౌలిక సదుపాయాల రూపకల్పన విషయంలో ఎప్పటికప్పుడు తనతో చర్చించి అభివృద్ధికి సహకరించడం పట్ల అభినందించారు.షాద్ నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ ప్రాంత అభివృద్ధిని కూడా పట్టణంతో సమానంగా ముందుకు తీసుకువెళ్తామని అవసరమైన వార్డులకు అన్నిటికీ సరైన నిధులు ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తదితరులను అందేమోహన్ పెద్ద ఎత్తున సన్మానించారు. తన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డు ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ ఉదయ్ రాజ్



**పర్వతగిరి/జూన్30ప్రజావినికిడి:** వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దోమలు, ఈగలు,ఆహారం మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలి. ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి నిల్వలను పారబోసి, శుభ్రం చేసుకోవాలి. నిల్వ చేసుకునే నీటిపై మూతలు ఉంచాలి. పూల కుండీలు, టైర్స్, కూలర్స్,కొబ్బరి బోండాలు/చిప్పలు, ఇతర వాడని కంటైనర్లు లోని నీటిని పారబోయాలి. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి.ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.రక్షిత మంచినీరు, కాచి చల్లార్చిన నీటిని తాగాలి. కలుషిత నీటినీ త్రాగడం వలన వాంతులు, విరేచనాలు, కామెర్లు,టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది. ఇంట్లో వండిన ఆహార పదార్థాలు వేడిగా తినాలి. ఆహార పాత్రలపై మూతలు సరిగా ఉంచాలి. బయట ఆహారం తినకుండా ఉండడం మంచిది.ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందాలి అన్నారు.

## కస్తూర్బా లో టీచింగ్ పోస్ట్ లకు దరఖాస్తుల ఆహ్వానం




**పర్వతగిరి/జూన్30ప్రజావినికిడి:** పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో ఇంటర్మీడియట్ ఎం ఎల్ టి ( మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) గ్రూప్ లో సబ్జెక్ట్ బోధించుటకు గాను గెస్ట్ ఫ్యాకల్టీ కి దరఖాస్తులు కోరుతున్నట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజీయా సల్మా మాట్లాడుతూ మొత్తం ఖాళీగా ఉన్న పోస్ట్ ఒకటి అని తెలిపారు. దరఖాస్తు చేసుకొనబోవు అభ్యర్థికి 1. ఎం. డి పాథాలజీ/మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/ డి సీ పి.
2. ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/ ఎం ఎల్ టి.3. బి ఫార్మసీ/ ఎమ్మెస్సీ జెనెటిక్స్.
4. ఎం బి బి ఎస్ / ఎం బి బి ఎస్ ( హెూం) బీ హెచ్ ఎం ఎస్ 5. పిజీడి క్లినికల్ బయో కెమిస్ట్రీ అర్హతల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అప్లై చేయుటకు 03-07-2025 చివరి తేదీ అని, అభ్యర్థులు నేరుగా కస్తూర్బా పాఠశాల పర్వతగిరి లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు

# స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

**● పూర్ణచందర్ అమాయకుడని భార్య స్వప్న వ్యాఖ**



**జూన్30ప్రజావినికిడి:** ప్రముఖ టీవీ చానల్ న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణచందర్ భార్య స్వప్న తెరపైకి వచ్చారు. నా భర్త పూర్ణచందర్ నిర్దోషి, అమాయకుడని స్వప్న సంచలన వ్యాఖ్యలు చేశారు.పూర్ణ చందర్ ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయం అయిందన్నారు. అయితే, వారిద్దరి మధ్య సంబంధం గురించి ముందు తనకు తెలియదన్నారు. వారిద్దరి వ్యవహారం తెలిశాక పూర్ణను వదిలేశానని పేర్కొన్నారు.పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు అరణ్య చేస్తున్న ఆరోపణలు అసత్యమని, అరణ్యను పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నాడని స్వప్న వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ నన్ను మానసికంగా టార్చర్ చేసిందని, స్వేచ్ఛ పూర్ణచందర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిందని స్వప్న షాకింగ్ కామెంట్స్ చేశారు. నా పిల్లలను కూడా అమ్మా అని పిలవాలని భయపెట్టిందని స్వప్న వివరించారు. ÷ూగా, స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేశారు. అతడి వేధింపుల కారణంగానే తమ కూతురు మరణించినట్టు చిక్కడపల్లి పోలీసులకు స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ నేపథ్యంలోనే నిందితుడు పూర్ణచందర్ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్వేచ్ఛ, నేను స్నేహితులుగా ఉండేవాళ్లం. ఐదేళ్లుగా ఆమె మానసికంగా ఆందోళన చెందుతూ చికిత్స పొందుతుంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. స్వేచ్ఛ ఆత్మహత్యతో నాకు ఏలాంటి సంబంధం లేదని లేఖలో పూర్ణచందర్ పేర్కొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవి విరమణ చేసిన భాస్కర్ కి ఘనంగా సన్మానం.

**తల్లాడ/జూన్30ప్రజావినికిడి:** ˇల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గంటె భాస్కర రావు ని సోమవారం తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారు చేసిన సేవకు గాను దంపతులను ఘనంగా సోమవారం శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధారా శ్రీనివాసరావు ఇరువురు మాట్లాడుతూ వారి తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి అలర్ట్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు తోట మురళి, పసుపులేటి నరసింహారావు ,చిట్టెం నరసింహారావు మెడికల్ ఆఫీసర్ పుల్లయ్య ఆసుపత్రి సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

## నదుల అనుసంధానంపై కానరాని చిత్తశుద్ధి -పర్యావరణ పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ,జూన్30ప్రజావినికిడి:**
వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను




ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.

# రైతులందరికీ కిసాన్ పథకం

## ఆత్మహత్యల నిరోధనానికి చర్యలు

**న్యూఢిల్లీ,జూన్30ప్రజావినికిడి:**
దేశంలో 90 కోట్లకు మించి రైతు కుటుంబాలు వున్నట్లుగా ఓ అంచనా ఉంది. ప్రధాని కిసాన్ పథకం కింద ఏడాదికి మూడు సమాన వాయిదాల్లో రూ. 6000 నగదు ఇచ్చే పథకం అమలు చేస్తున్నారు. అయితే కేవలం 10.74 కోట్ల కుటుంబాలకే ఇది



అందుతున్నట్లుగా తెలుస్తోంది. అంటే కేవలం 10 శాతం రైతు కుటుంబాలే ఈ కనీస లబ్ధిని పొందుతున్నాయి. 2016లో ప్రారంభించిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం పరిమిత సంఖ్యలోని రైతులకే వర్తిస్తున్నది. రైతుల కోసం ఉద్దేశించిన 17 పథకాలకు 202021 ఆర్థిక సంవత్సరంలో రూ. 17,540 కోట్లు కేటాయించగా, అందులో రూ. 5,787 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులో 33శాతం మాత్రమే ఖర్చు అయింది. ఇందులో మూడు పథకాల కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని సమాచారం. రైతు సంక్షేమం కోసం ఆచరణలో ఇంత తక్కువ స్థాయి కృషి జరుగుతున్నప్పుడు వారి ఆదాయం ఏ విధంగా రెట్టింపు అవుతుందో అర్థం కాని విషయం. 2019లో దేశ వ్యాప్తంగా కనీసం 5,957 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. రోజుకి సగటున 16 మంది రైతులు ప్రాణత్యాగం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుంచి 2020 వరకు గల ఆరు సంవత్సరాల్లో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా జరిగినట్టు వెల్లడైంది.దీనిపై కారాణాలు వెతికి ఆత్మహత్యలను నిర్మూలించే చర్యలకు ఉపక్రమించడం లేదు. దీంతో వ్యవసాయంలో కాలం కలసిరాకనో..పంటలు పండినా మద్దతుధరలు లేకనో..చేసిన అప్పులు తీర్చలేక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వీటిపై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం


## చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడకుల పోలీస్ కస్టడీ

విజయవాడ,**జూన్30ప్రజావినికిడి:**: వైసిపి హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేష్ నాయుడులను మూడు రోజులపాటు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే తమకు ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టును సిట్ కోరింది. కానీ వీరిని విచారించేందుకు మూడు రోజుల కస్టడీకి మాత్రమే అనుమతి ఇస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో జులై 1 నుంచి 3వ తేదీ వరకు వీరిద్దరిని సిట్ అధికారులు విచారించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు వీరిని విచారించాలని ఆ ఆదేశాల్లో న్యాయమూర్తి స్పష్టం చేశారు. మరోవైపు ఇదే లిక్కర్ స్కామ్‌లో చెవిరెడ్డి భాస్కరరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. అతడు పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ లిక్కర్ స్కామ్ కేసులో ఏ 39గా మోహిత్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు జైలు ప్రాంగణంలోని ఆలయానికి ప్రతి రోజు 10 నిమిషాలు వెళ్లేందుకు చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే జైల్లో ఉన్న తనకు బయట ఆహారం పంపాలంటూ చెవిరెడ్డి చేసుకున్న అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. అలాగే వారంలో మూడు సార్లు ములాఖత్‌లకు చెవిరెడ్డికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది.

# కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

## అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే

బెంగళూరు,**జూన్30ప్రజావినికిడి:**
కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం



పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

# వైద్యో నారాయణో హరిః

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**న్యూఢిల్లీ,జూన్30ప్రజావినికిడి:**
వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమవుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేందుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్




జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించు కునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991 సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్ మేయర్ గా ఉన్న సమయంలో ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, మంచి రోడ్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూశారు. బెంగాల్ సిఎం అయ్యాక లా అండ్ ఆర్డర్ పై కూడా పూర్తిగా పట్టు సాధించారు. 1961లో తన ఇంటిని కూడా పేద ప్రజల కోసం విరాళంగా ఇచ్చేశారు. అదే ఏడాది అంటే 1961 ఫిబ్రవరి 4వ తేదీన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రకటించింది.

# ఉమ్మడి పౌరస్మృతిపై కానరాని కదలిక

## ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తారా -మరోమారు ప్రజల్లో మొదలైన చర్చ

**న్యూఢిల్లీ,జూన్30ప్రజావినికిడి:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును తీసుకుని రాగలదా అన్నచర్చ సాగుతోంది. దీనిపై ఏకాభిప్రాయం మాత్రం రాదని విపక్షాల తీరును బట్టి తెలుస్తోంది. విపక్షాలు కూడా ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయి. అనంతరం దీనిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించడం ద్వారా ముందుకు తీసుకుని రావాన్న ప్రయత్నాలు సాగడం లేదు. ఇప్పటికే దీనిపై అనేక రాజకీయ పక్షాలు విమర్శల దాడిని పెంచాయి. అయితే గత సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిని తీసుకుని వస్తారని అనుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు సమర్పించి, అనంతరం దానిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించే అవకాశం ఉందని అంటున్నారు. సిబ్బంది, ప్రజా సమస్యలు, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం షెడ్యూలు ప్రకారం, లా కమిషన్, లీగల్ అ÷ర్స్, న్యాయ మంత్రిత్వ శాఖలలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్స్ ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని గతంలో మోదీ పదేపదే చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న




వారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. మోదీ వ్యాఖ్యలతో గత రెండుమూడేళ్లుగా యూసీసీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింసాకాండ వంటి సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తుతున్నారని దుయ్యబడుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్తవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్తవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్ని బట్టి ఈ వాటా ఉంటుంది. పారశీక మతానికి చెందిన మహిళ తన భర్త మరణించినట్లయితే, తన పిల్లలతో సమాన వాటాను పొందవచ్చు. ముస్లిం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులకు లభించే వాటాలో సగం లభిస్తుంది. అంతేకుండా చట్టాలు సమానంగా ఉంటాయి. అయితే దీనిని తీసుకుని రావడం ఎంతవరకు విజయం సాధిస్తుందన్నదే ప్రశ్న.

# అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ

## క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి
## ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
## వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
## గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
## ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
## ఎపి సిఎం చంద్రబాబు నాయుడు







**విజయవాడ,జూన్30ప్రజావినికిడి:** క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు,
కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు. ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983–84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ
అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు. యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు. 2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామీటర్ల సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్– యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్దానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ
మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌నకు వచ్చిన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

### ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిధుల విడుదల

**విజయవాడజూన్30ప్రజావినికిడి:**




రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ. 91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై నారా లోకేశ్ ప్రశంసలు

**విజయవాడ,జూన్30ప్రజావినికిడి:**
ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచిన ఆ ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం పడిన శ్రమను మరిచిపోవచ్చని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే, రాజాం నియోజకవర్గం డోలపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డోల వాసుదేవరావు, తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివిస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి లోకేశ్ వాసుదేవరావు లాంటి వారిని చూసినప్పుడు తాను కోరుకున్న మార్పు ఇదేనని అనిపిస్తోందని అన్నారు. రాజకీయాలకు దూరంగా, సమగ్ర విద్యకు దగ్గరగా పాఠశాలలను తీర్చిదిద్దేందుకు పడిన కష్టానికి ఫలితం దక్కుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. "ప్రభుత్వ పాఠశాలల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు చూడాలన్నదే నా ఆకాంక్ష. ఒక ఉపాధ్యాయుడే తన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తున్నప్పుడు, ఇతరులు ఎందుకు చదివించకూడదు అనే ఆలోచన ప్రజల్లో రేకెత్తించిన వాసు మాస్టర్‌కు నా అభినందనలు" అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు, సమస్యల పరిష్కారానికి ఇది నిదర్శనమని ఆయన తెలిపారు.

# ఎపి బిజెపి అధ్యక్షుడిగా మాధవ్



**విజయవాడ,జూన్30ప్రజావినికిడి:**ఏపీ భాజపా అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. భాజపా సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. అధ్యక్ష పదవికి మధ్యాహ్నం 2 గంటల తర్వాత మాధవ్ నామినేషన్ దాఖలు చేసారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపీ మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. దీంతో ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. పార్టీలో సుదీర్ఘకాలం ఉన్న కారణంగా ఆయనకు అవకాశం దక్కింది.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కవిత విమర్శలు
- 17న రైల్ రోకో కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ




**/హైదరాబాద్,జూన్30ప్రజావినికిడి:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా జూలై 17న రైల్ రోకో నిర్వహించిన తీరుతామని తేల్చిచెప్పారు. సోమవారం తన నివాసంలో సింగరేణి జాగృతి రూపొందించిన రైల్ రోకో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బిసి సమాజం, తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు వేర్వేరు బిల్లులు పాస్ చేసిందని గుర్తు చేశారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకే తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో చేసి తీరుతామని తెలిపారు. రైల్ రోకోకు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల పెంపు, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

# టీ, కాఫీలకు బదులు గులాబీ టీ...



**జూన్30ప్రజావినికిడి:**చాలా మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఈ అలవాటు రోజులో చాలాసార్లు కొనసాగుతుంది. అయితే, వీటిలో ఉండే కెఫీన్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కెఫీన్ లేని ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా 'గులాబీ టీ' (రోజ్ టీ) మంచి ఎంపిక అని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు. ఎండబెట్టిన గులాబీ రేకులతో తయారుచేసే ఈ టీని రోజుకు రెండు కప్పులు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వారు చెబుతున్నారు. **జీర్ణవ్యవస్థకు మేలు..** యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంఎండబెట్టిన గులాబీ రేకులతో చేసే ఈ టీలో పాలీఫినాల్స్, ఆంథోసైనిన్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కణజాలాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీనివల్ల గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పు తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే రోజ్ టీ సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీనివల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. కాలేయంలోని వ్యర్థాలను బయటకు పంపడంలోనూ ఇది సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తి.. నొప్పుల నివారణ**


గులాబీ రేకుల్లో విటమిన్ సి అధిక మోతాదులో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పటిష్ఠం చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫలితంగా జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చు. ఈ టీలో ఉండే యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులతో బాధపడేవారికి (ఆర్థరైటిస్) ఇది కొంత ఉపశమనం కలిగిస్తుంది. గొంతు నొప్పి, గరగర వంటి సమస్యలకు కూడా ఇది మంచి మందుగా పనిచేస్తుంది.

**మహిళల ఆరోగ్యం.. మానసిక ప్రశాంతత**

మహిళలు ఎదుర్కొనే రుతుక్రమ సమస్యలకు గులాబీ టీ చక్కటి పరిష్కారం చూపుతుంది. రుతుస్రావ సమయంలో వచ్చే కడుపు నొప్పిని తగ్గించడంలో దీనిలోని యాంటీ–స్పాస్మోడిక్ గుణాలు సహాయపడతాయి. క్రమం తప్పకుండా ఈ టీ తాగడం వల్ల రుతుచక్రం కూడా సక్రమంగా ఉండేందుకు దోహదపడుతుందని చెబుతున్నారు. ఇక గులాబీ పువ్వుల సహజసిద్ధమైన సువాసన మనసుపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఈ టీ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రిళ్లు నిద్రలేమితో బాధపడేవారికి ఇది హాయిగా నిద్రపట్టేందుకు కూడా సహకరిస్తుంది.

# మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేశ్.. ఆసక్తికరంగా ఫస్ట్ లుక్

ఒకప్పుడు తన కామెడీ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన నటుడు అల్లరి నరేశ్ ఇప్పుడు విభిన్నమైన కథలను ఎంచుకుంటూ నటుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నారు. ఈ రోజు తన పుట్టినరోజు సందర్భంగా ఆయన తన 63వ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు. మెహర్ తేజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఆసక్తికరంగా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇందులో అల్లరి నరేశ్ పూర్తిగా మద్యానికి బానిసైన వ్యక్తిగా, గందరగోళంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. తనదైన నటనతో కామెడీనే కాకుండా భావోద్వేగాలను కూడా అద్భుతంగా పండించగల నరేశ్.. ఈ చిత్రంలో మరో శక్తివంతమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని స్పష్టమవుతోంది.ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేశ్‌కు జోడీగా నటి రుహాని శర్మ నటిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు గిబ్రాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా, నరేశ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.




# 'కే-ర్యాంప్' ఫస్ట్ లుక్ : ఊర మాస్ లుక్‌లో కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస హిట్స్‌తో టాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఇటీవలే 'క' అనే సినిమా ద్వారా బ్లాక్‌బస్టర్ అందుకున్న కిరణ్.. ఇప్పుడు మరో యూనిక్ టైటిల్‌తో తెరకెక్కుతున్న 'కే-ర్యాంప్' సినిమాతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో కిరణ్ అబ్బవరం మాస్ గెటప్‌లో చొక్కా, లుంగీ ధరించి చిరునవ్వుతో స్టైల్‌గా ముందుకు నడుస్తూ కనిపిస్తున్నారు. వెనుకవైపు ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోస్టర్ మొత్తం స్టైల్, ఫన్, ఫైర్ మూడూ కలగలిపినట్టుగా ఉండి సినిమా టోన్‌పై ఆసక్తిని పెంచింది. ఫస్ట్ లుక్‌తోనే అభిమానుల అంచనాలు మరింత పెరిగిపోయాయి. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఆయన తొలి చిత్రం కాగా.. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే అందిస్తున్నారు. కిరణ్‌కు జోడిగా యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో కూడా కిరణ్ న్యూ ఎనర్జీతో, మాస్ డైలాగ్ డెలివరీతో అభిమానులను ఆకట్టుకునేలా ఉన్నాడు. కే-ర్యాంప్ టైటిల్‌ను పోస్టర్ డిజైన్‌లో కూడా స్టైలిష్‌గా ప్రెజెంట్ చేయడం విశేషం. ఈ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేశ్ దండ, శివ బొమ్మక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. కిరణ్ అబ్బవరం, చేతన్ కాంబినేషన్‌లో ఇది మూడో సినిమా కావడం విశేషం.





# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!

సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యూనరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు.



# 'కన్నప్ప'పై పైరసీ పంజా..

ప్రతిష్ఠాత్మకంగా, పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకున్న 'కన్నప్ప' చిత్రంపై పైరసీ భూతం పంజా విసిరింది. ఈ చిత్రానికి సంబంధించిన వేలాది పైరసీ లింకులు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామంపై 'కన్నప్ప' చిత్ర బృందం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు హీరో మంచు విష్ణు హార్ట్ బ్రేకింగ్ అంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఇప్పటివరకు 30,000కు పైగా పైరసీ లింకులను గుర్తించి తొలగించినట్లు వెల్లడించారు.

"మా 'కన్నప్ప' సినిమా పైరసీకి గురవుతోంది. ఇది చాలా బాధాకరం. ఇప్పటికే 30,000 పైచిలుకు పైరసీ లింకులను తొలగించాం. పైరసీ అనేది ముమ్మాటికీ దొంగతనమే. మనం మన పిల్లలకు దొంగతనం చేయమని నేర్పించం కదా? పైరసీ కంటెంట్ చూడటం కూడా అలాంటిదే. దయచేసి దీనిని ప్రోత్సహించకండి. సరైన మార్గంలో సినిమాకు మద్దతు ఇవ్వండి" అని విష్ణు విజ్ఞప్తి చేశారు.

ఎంతో శ్రమ, పెట్టుబడితో నిర్మించే సినిమాలను పైరసీ రూపంలో దెబ్బతీయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. సినిమా పరిశ్రమను తీవ్రంగా నష్టపరిచే పైరసీని అరికట్టేందుకు ప్రేక్షకుల సహకారం ఎంతో అవసరమని విష్ణు అభిప్రాయపడ్డారు. సినిమాను థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో మాత్రమే చూసి, తమ కష్టానికి ప్రతిఫలం అందించాలని కోరారు.



# క్రేజీ మూవీకి సీక్వెల్

'ఈ నగరానికి ఏమైంది' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని, ముఖ్యంగా యువతను ఆకట్టుకుని సంచలన విజయం సాధించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. సినిమా రీరిలిజ్ మరింత ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా సీక్వెల్ ను అధికారికంగా ప్రకటించారు. 'ఈఎన్ఈ రిపీట్ 'టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీ ఇస్తోంది. దాదాపు ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీంతో తిరిగి వస్తోంది ఈ సీక్వెల్. ఫస్ట్ పార్ట్‌లో అందరినీ అలరించిన గ్యాంగ్ విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను మరోసారి అలరించబోతున్నారు. తరుణ్ భాస్కర్ ఈ సీక్వెల్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై డి. సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారు.

# ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ "ప్రేమిస్తున్నా" ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్ అరెరె విడుదల..!!

**ప్రజావినికిడి,(హైదరాబాద్,):**
వరలక్ష్మి పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు.

ఈ చిత్ర ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్ ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను బోగవరుపు, కాసర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐబిఎమ్ మెగా మ్యూజిక్ ఆడియో కంపెనీ ను లాంచ్ చెయ్యడం విశేషం.ఈ సందర్భంగా నిర్మాత కనకదుర్గారావు పప్పుల మాట్లాడుతూ...అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది, లవ్ లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్ళీ మళ్ళీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి. ఈ చిత్రం నుండి అరెరె సాంగ్ ను భీమ్స్ గారు విడుదల చేయడం సంతోషంగా ఉంది. సుద్దాల అశోక్ తేజ గారు అద్భుతంగా రాశారు, అనురాగ్ కులకర్ణి ఈ పాటను తనదైన శైలిలో పాడడం






జరిగింది, సిద్ధార్థ్ సాలూర్ మంచి సంగీతం అందించారని తెలిపారు.

దర్శకుడు భాను మాట్లాడుతూ,ఎన్నో చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించిన సాత్విక్ వర్మ ప్రేమిస్తున్నా సినిమాతో హీరోగా లాంచ్ అవుతున్నారు.అలాగే తెలుగమ్మాయి ప్రీతి నేహా హీరోయిన్ గా పరిచయం అవుతోంది. ఇద్దరూ పోటీపడి బాగా నటించారు.నిర్మాత కనకదుర్గారావు సినిమాను ప్రేమించే మంచి టేస్ట్ ఉన్న మనిషి,మమ్మల్ని నమ్మి ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళ్లారు. మంచి లవ్ స్టోరీతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాము. ప్రేమిస్తున్నా అందరికి కనెక్ట్ అయ్యే సినిమా అవుతుందని తెలిపరు.

సాలూరి రాజేశ్వర రావు కుటుంబం నుండి వస్తోన్న సిద్ధార్థ్ సాలూరి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు.ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీ కాబోతోందిభాస్కర్ శ్యామల ఈ సినిమాకు తనదైన స్టైల్ లో సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు ఆలోచింపజేసే విధంగా సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మద్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్. సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా, నెక్స్ట్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్ తో దర్శకుడు భాను రూపొందించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613